ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పరిపాలన నిర్వహణలో సరికొత్త దృక్పథాలను తీసుకురావడానికి ప్రభుత్వ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, యువత మధ్య మెరుగైన సంబంధాలు ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. పూణేలో ఈరోజు జరిగే 12వ బ్రిక్స్ కమ్యూనికేషన్ల మంత్రుల సమావేశంలో సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీలతో పాటు పలు అంశాలపై చర్చిస్తారు.
3. ఢిల్లీలో ఇటీవల విద్యార్థి నిరసనకారులపై పోలీసు చర్యలు, అలాగే పోలీసు సిబ్బందిపై జరిగిన దాడి అంశాలను పరిశీలించడానికి ఐదుగురు సభ్యులతో కూడిన హై-పవర్డ్ ఎంక్వైరీ కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది.
4. న్యూఢిల్లీలో జరుగుతున్న BWF ప్రపంచ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ 2026 లో భారత్ కు చెందిన సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి క్వార్టర్ ఫైనల్స్ లో ప్రవేశించారు.

-------------------------

**PM-SECRETARIES MEETING**

పరిపాలన నిర్వహణలో సరికొత్త దృక్పథాలను తీసుకురావడానికి ప్రభుత్వ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, యువత మధ్య మెరుగైన సంబంధాలు ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యదర్శులతో ప్రధానమంత్రి నిన్న తన నివాసంలో మూడవ ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశ భవిష్యత్తును ఏ విధంగా తీర్చిదిద్దాలనే దీర్ఘకాలిక దృక్పథంతో ఆలోచించాలని కార్యదర్శులను కోరారు. అధికారులు సేవా భావంతో, ఒకరికొకరు సహకరించుకుంటూ పనిచేయాలన్నారు.

రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రపంచ స్థాయిలో దాన్ని మరింత పోటీతత్వంతో తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. కృత్రిమ మేధస్సును సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, AI సామర్థ్యాలను మానవ నైపుణ్యంతో మిళితం చేసే వినూత్న మార్గాలను అన్వేషించాలని మోదీ కోరారు. సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కోవడానికి, దీర్ఘకాలిక దృక్పథంతో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సమగ్ర ప్రభుత్వ విధానం, మెరుగైన సమన్వయం, వినూత్న ఆలోచనలు, సమిష్టి యాజమాన్యం అవసరమని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు.

**NSD**

----------------------------

**BRICS-COMM MINISTERS MEET**

పూణేలో ఈరోజు జరిగే 12వ బ్రిక్స్ కమ్యూనికేషన్ల మంత్రుల సమావేశంలో సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీలు, డిజిటల్ పరివర్తన, ఆవిష్కరణ, దృఢమైన డిజిటల్ మౌలిక సదుపాయాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చిస్తారు. ఈ సమావేశానికి కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అధ్యక్షత వహిస్తారు. ఈ సదస్సు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, భవిష్యత్తు నెట్‌వర్క్ లు, సైబర్ సెక్యూరిటీ, కెపాసిటీ బిల్డింగ్, అందరినీ కలుపుకుపోయే డిజిటల్ కనెక్టివిటీపై తమ అభిప్రాయాలను పంచుకోవడానికి బ్రిక్స్ సభ్య దేశాలకు ఒక వేదికను అందిస్తుంది.

**NSD**

----------------------------

**PM - JAPAN DEFENCE MINISTER**

భారత్ లో పర్యటిస్తున్న జపాన్ రక్షణ మంత్రి షింజిరో కొయిజుమి నిన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశంయ్యారు. ఈ సమావేశంలో భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి గల ఆవిష్కరణలపై ఇరువురు నాయకులు అభిప్రాయాలు పంచుకున్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, సమృద్ధిని పెంపొందించడంలో భారత్-జపాన్ రక్షణ, భద్రతా సహకార ప్రాముఖ్యతను మోదీ చెప్పారు.

'మేక్ ఇన్ ఇండియా' నినాదం కింద సంయుక్త అభివృద్ధి, ఉత్పత్తి కోసం, ముఖ్యంగా రక్షణ రంగంలో భారతీయ కంపెనీలు, స్టార్టప్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి జపాన్‌కు ఉన్న అవకాశాలను ప్రధాని వివరించారు. ఉభయ దేశాల ద్వైపాక్షిక రక్షణ సహకారంలో సాధించిన పురోగతిని రక్షణ మంత్రి కొయిజుమి ప్రధాని మోదీకి వివరించారు. ఈ ఏడాది జూలైలో జరిగిన 16వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం కోసం జపాన్ ప్రధాని సనే తకైచి భారత్ ను సందర్శించినప్పుడు వారితో జరిపిన విస్తృత చర్చలను ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. అలాగే భారత్-జపాన్ మధ్య రక్షణ రంగ సహకారంలో స్థిరమైన పురోగతిని ఆయన ప్రశంసించారు.

**NSD**

---------------------------

**PM-ZAMBIA PREZ**

జాంబియా అధ్యక్షుడిగా హకైండే హిచిలేమా తిరిగి ఎన్నికైన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జాంబియాతో భారత్ కు ఉన్న బహుముఖ భాగస్వామ్యాన్ని ఎంతో విలువైనదిగా భావిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు. భారత్-జాంబియా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు అధ్యక్షుడు హిచిలేమాతో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నట్లు ప్రధాని తెలిపారు.

**NSD**

---------------------------

**SC-NEET PROTEST PANEL**

ఢిల్లీలో ఇటీవల విద్యార్థి నిరసనకారులపై పోలీసు చర్యలు, అలాగే పోలీసు సిబ్బందిపై జరిగిన దాడి అంశాలను పరిశీలించడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో కూడిన హై-పవర్డ్ ఎంక్వైరీ కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో పంజాబ్, హర్యానా హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ రవిశంకర్ ఝా, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షాలిందర్ కౌర్, మాజీ సీబీఐ డైరెక్టర్ రిషి కుమార్ శుక్లా, రిటైర్డ్ మేఘాలయ డీజీపీ ఎల్.ఆర్. బిష్ణోయ్ సభ్యులుగా ఉంటారని ధర్మాసనం పేర్కొంది.ఈ

హై-పవర్డ్ ఎంక్వైరీ కమిటీ నిర్వహించే విచారణ కేవలం - ఒక్కసారి జరిగే ప్రక్రియగా ఉండకూడదని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది.

**NSD**

---------------------------

**AMIT SHAH - LADAKH HC**

లద్దాఖ్‌లో జమ్మూ కాశ్మీర్ హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు - కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ విషయాన్ని తెలుపుతూ.... లద్దాఖ్‌లోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా అందేలా ఈ నిర్ణయం తోడ్పడుతుందని పేర్కొన్నారు. లద్దాఖ్ సర్వతోముఖాభివృద్ధికి, రాజ్యాంగ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా అన్నారు.

**NSD**

---------------------------

**UTTARAKHAND-IAS TRAINING**

దేశ అభివృద్ధికి సివిల్ సర్వీసులు ఎంతో కృషి చేశాయని, అట్టడుగు స్థాయిలో విధానాలను అమలు చేయడంలో అవి ఒక ముఖ్యమైన అనుసంధానకర్తగా పనిచేస్తాయని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలో 2024 బ్యాచ్ IAS ఆఫీసర్ ట్రైనీల ఫేజ్-II శిక్షణ ముగింపు వేడుకలను ఉద్దేశించి ప్రసంగిస్తూ... నిజాయితీ, నైతికత అనేవి ప్రజా సేవకు పునాది అన్నారు. అధికారము - హోదా ద్వారా నిజమైన నాయకత్వాన్ని అంచనా వేయలేమని, కష్టమైన పరిస్థితులలో కూడా నైతికతతో ప్రవర్తించే సామర్థ్యమే నిజమైన నాయకత్వాన్ని చాటుతుందని చెప్పారు.

**NSD**

---------------------------

**BWF WC - DAY 5 FIXTURES**

న్యూఢిల్లీలో జరుగుతున్న BWF ప్రపంచ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ 2026 లో పురుషుల డబుల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్స్ లో భారత్ కు చెందిన సాత్వికసాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి జోడీ - మలేషియాకు చెందిన జునైది ఆరిఫ్ - రాయ్ కింగ్ జంటపై 21-23, 21-19, 21-17

తేడాతో విజయం సాధించింది. ఇవాళ జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో ఈ భారత జోడీ చైనాకు చెందిన లియాంగ్ వెయ్ కెంగ్ - వాంగ్ చాంగ్ జంటతో తలపడుతుంది. మహిళల డబుల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్స్ లో ట్రీసా జాలీ - గాయత్రి గోపీచంద్ జోడీ జపాన్‌కు చెందిన రిన్ ఇవానాగా - కియే జంటను 21-16, 21-12 తేడాతో ఓడించింది. ఈరోజు జరిగే క్వార్టర్ ఫైనల్ పోరులో ఈ భారత జోడీ చైనాకు చెందిన జియా యి ఫాన్ - జాంగ్ షు జియాన్ జంటతో తలపడుతుంది.

**NSD**

---------------------------

**IMD-WEATHER**

ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు రోజుల పాటు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, మధ్యప్రదేశ్ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, ఈశాన్య రాష్ట్రాలలో కూడా ఇటువంటి పరిస్థితులే ఉంటాయని తెలిపింది. అలాగే రాబోయే మూడు రోజులలో అండమాన్ నికోబార్ దీవులు, రాజస్థాన్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది.

**NSD**

---------------------------

**JITENDRA - NAGALAND**

ప్రభుత్వ అభివృద్ధి ఆధారిత విధానం వల్ల గత పన్నెండు సంవత్సరాలలో ఈశాన్య భారతదేశం సాధించిన పరివర్తన - అత్యంత కీలకమైన ఫలితాలలో ఒకటి అని శాస్త్ర శాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. గత పన్నెండు సంవత్సరాలలో ఈ ప్రాంతంలో సాధించిన పురోగతి భౌగోళిక సవాళ్లను అధిగమించడానికి, భవిష్యత్ అభివృద్ధికి అడ్డంకి కాకుండా ఉండేలా చూసేందుకు నిరంతర విధానపరమైన దృష్టిని ప్రతిబింబిస్తుందని ఆయన తెలిపారు.

**NSD**

---------------------------

**SHUKLA** **MP-I**

**21.08.2026**

**PM-SECRETARIES MEETING**

Prime Minister Narendra Modi chaired the third high-level meeting with Secretaries to the Government of India at his residence yesterday and discussed the future action agenda of Ministries and Departments dealing with Infrastructure and Connectivity, Security, External Affairs, and Governance. He urged Secretaries to think with a long-term perspective on how the country's future should be shaped. Calling for greater interoperability and effective use of data, Mr Modi noted that data is a national asset and a resource for the future. The Prime Minister added that silos are not merely an organizational problem but also a problem of mindset. He further urged officials to work with a spirit of belongingness. Highlighting the importance of informal interaction and building team spirit among officers, Mr Modi called for greater engagement between government departments, universities and young people to bring fresh perspectives in policymaking. He also emphasized the need to further strengthen the country's defence industry and make it more competitive at global level. Citing examples of experiences of the COVID-19 pandemic and the West Asia crisis, he said that such coordination mechanisms should become a natural part of the government's work culture. Mr Modi also called for effective use of Artificial Intelligence while ensuring human intervention and for exploring innovative ways of combining the capabilities of AI with human expertise. Prime Minister concluded by reiterating the need for a whole-of-government approach, greater coordination, innovative thinking and collective ownership to address complex challenges and shape India's future with a long-term perspective.

During the meeting, the Secretaries shared their experiences on sectoral priorities, emerging challenges and implementation issues. Cabinet Secretary, Secretaries of key Ministries and Departments, and senior officials from the Prime Minister's Office attended the meeting.

**CB/PRIYA/0340**

**SHUKLA** **MP-I 21.08.2026**

**PM-ZAMBIA PREZ**

Prime Minister Narendra Modi has congratulated Hakainde Hichilema on being re-elected as the President of Zambia. In a social media post, Mr Modi noted that India greatly values its multifaceted partnership with Zambia. The Prime Minister added that he looks forward to working together with President Hichilema to further strengthen India-Zambia relations.

**CB/PRIYA/0350**

**SHUKLA MP-I 21.08.2026**

**PM - JAPAN DEFENCE MINISTER**

Japan's Defence Minister Shinjiro Koizumi, who is on an official visit to India, called on Prime Minister Narendra Modi yesterday. During their meeting, Mr Modi shared his vision for further strengthening the Special Strategic and Global Partnership between India and Japan and highlighted the importance of India-Japan defence and security cooperation in furthering peace, stability and prosperity in the Indo-Pacific and beyond. The Prime Minister outlined opportunities for Japan to partner with Indian companies and start-ups in the defence sector, particularly for co-development and co-production under the aegis of 'Make in India.' Defence Minister Koizumi briefed Mr Modi about the progress in bilateral defence cooperation and reaffirmed the Government of Japan's continued commitment towards deepening ties with India.

Prime Minister Modi also recalled his detailed discussions with Japanese counterpart Sanae Takaichi during her visit to India for the 16th India-Japan Annual Summit in July this year. Mr Modi also appreciated the steady momentum in defence collaboration between India and Japan.

Sharing a social media post, Mr Modi said that they had an excellent conversation on deepening defence and security ties between India and Japan. The Prime Minister noted that the Special Strategic and Global Partnership between the two nations is an important anchor for peace, stability and prosperity in the Indo-Pacific and beyond.

CB/**PRIYA/0346**

**SHUKLA MP-I 21.08.2026**

**BRICS-COMM MINISTERS MEET**

India will host the 12th BRICS Communications Ministers Meeting in Pune today. The meeting will be chaired by Union Communications Minister Jyotiraditya Scindia. It will bring together Communications Ministers and senior representatives from BRICS member countries to deliberate on strengthening cooperation in Information and Communication Technologies (ICTs), digital transformation, innovation and resilient digital infrastructure. The theme of the meeting is Innovate, Cooperate and Transform (ICT) for a Resilient Future. The event will provide a platform for BRICS member countries to exchange views on emerging technologies, digital public infrastructure, future networks, cybersecurity, capacity building and inclusive digital connectivity. The deliberations will also focus on advancing practical cooperation and sharing best practices to support digital transformation across BRICS countries and the wider Global South.

**CB/RISHU/PRIYA/0413**

**SHUKLA MP-I 21.08.2026**

**AMIT SHAH - LADAKH HC**

Union Cabinet has approved the establishment of a Bench of Jammu and Kashmir High Court in Ladakh. Union Home Minister Amit Shah disclosed this in a social media post. Mr Shah said that the decision will significantly enhance access to justice for citizens living in remote areas of Ladakh by reducing the time required to avail themselves of the legal services they are entitled to. He added that government is fully committed to the all round development of Ladakh and to ensuring constitutional safeguards.

**CB/PRIYA/0354**

**SHUKLA MP-II**
**21.08.2026**
**BWF WC - DAY 5 FIXTURES**

In badminton, Indian shuttlers will be in action today in the men's and women's doubles quarterfinals at the BWF World Championships 2026

in New Delhi. The men's doubles pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty will lock horns with third seeds Liang Wei Keng and Wang Chang of China. The duo defeated Junaidi Arif and Roy King Yap of Malaysia in the pre-quarterfinals 21-23, 21-19, 21-17 in a nail-biting encounter.

In the women's doubles, the Indian pair of Treesa Jolly and Gayatri Gopichand will face fourth seeds Jia Yi Fan and Zhang Shu Xian of China. The pair defeated seventh seeds Rin Iwanaga and Kie Nakanishi of Japan in straight games, 21-16, 21-12, in the pre-quarterfinals.

Meanwhile, former World champion PV Sindhu, men's singles shuttler Ayush Shetty and the mixed doubles pair of Dhruv Kapila and Tanisha Crasto faced defeats in their pre-quarter final clashes, ending India's run in their respective disciplines. PV Sindhu lost to third seed Wang Zhi Yi in the women's singles match. Sindhu had lost the first game 11-21 but clawed back in the second game 21-15. However, she lost in the third game 17-21 in a close encounter.

Earlier, shuttler Ayush Shetty lost to Indonesia's Alwi Farhan in men's singles round of 16, 19-21, 11-21. Indian mixed doubles pair of Dhruv Kapila and Tanisha Crasto lost to China's Guo Xin Wa and Chen Fang Hui 16-21, 5-21.

**CB/BHANU/VISHNU/MAIL/0421**

**JITENDRA - NAGALAND**

Science and Technology Minister Dr. Jitendra Singh has said that the transformation of the North-East over the last twelve years has been one of the significant outcomes of the development-oriented approach of the Government under the leadership of Prime Minister Narendra Modi. The Minister said this when Deputy Chief Minister of Nagaland in-charge of Home and Border Affairs Yanthungo Patton, called on him along with public representatives from Wokha district to discuss a range of Central projects in the State.

On the occasion, Dr. Singh said that the development of the North-East is no longer being viewed in isolation from the country's overall growth journey. He added that the progress achieved in the region over the last twelve years reflects a sustained policy focus on overcoming

geographical challenges and ensuring that distance does not become a barrier to development. He also emphasized that from roads and railways to airports, waterways and digital connectivity, the region has seen a visible acceleration in development, bringing its people closer to the rest of the country and opening new avenues for growth.

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued orange colour warning for heavy to very heavy rainfall over Chhattisgarh and East Madhya Pradesh tomorrow. According to IMD, places over Uttar Pradesh, Uttarakhand, Bihar, Himachal Pradesh, Odisha, Sub Himalayan West Bengal, Sikkim, and West Madhya Pradesh will experience heavy rainfall for the next two days. Similar conditions are expected to prevail over Jammu and Kashmir, Ladakh and Northeastern states over the period. The Met Department has also forecast thunderstorms with lightning and gusty winds over Andaman and Nicobar Islands, East Rajasthan, Jharkhand, Chhattisgarh and Andhra Pradesh during the next three days.

Meanwhile, parts of Delhi-NCR witnessed rainfall in the morning. IMD has said that cloudy sky conditions will continue to prevail over Delhi with spells of light to very light rainfall for the next three days.

**UTTARAKHAND-IAS TRAINING**

Vice-President C. P. Radhakrishnan today addressed the valedictory programme of Phase-II training of the 2024 batch of IAS officer trainees at the Lal Bahadur Shastri National Academy of Administration, LBSNAA, in Mussoorie, Uttarakhand.

On the occasion, the Vice-President said that the civil services have made significant contributions to the country’s development and serve as an important link in implementing policies at the grassroots level. He said that character and integrity are the foundations of public service. Mr. Radhakrishnan stressed that true leadership is not measured by power or position, but by the ability to act ethically even in difficult situations.

The Vice-President called upon the young administrative officers to remain dedicated to public service. He urged them not to be distracted by

criticism, but to remain focused on their work and decisions. He also called upon the officers to work for the welfare of society and provide better services to the common people.

Uttarakhand Governor Gurmit Singh also congratulated the 2024 batch officer trainees on completing their professional training and wished them a bright career dedicated to the service of the nation. He said that one chapter of their training had concluded, but the real journey of national service was now beginning. He called upon the officers to work in the public interest with sensitivity, integrity and courage, and to keep the spirit of "Nation First" in every decision.

**SC-NEET PROTEST PANEL**

The Supreme Court has formed a five-member High-Powered Enquiry Committee headed by former top court judge Justice R Subhash Reddy to examine allegations of excessive use of force by police authorities and security personnel against student protesters in Delhi recently and violence against police personnel.

A bench of Chief Justice Surya Kant and Justices Joymalya Bagchi and V Mohana said, the committee would also comprise former Punjab and Haryana High Court Chief Justice Ravi Shankar Jha, former Delhi High Court Judge Justice Shalinder Kaur, former CBI Director Rishi Kumar Shukla and retired Meghalaya DGP L R Bishnoi. The top court clarified that as a matter of abundant caution, the enquiry undertaken by the High-Powered Enquiry Committee shall not be a one-time exercise. It asked the Committee to undertake a continuous and periodic assessment of the issues and shall submit its interim findings periodically. The Apex Court recommended that the High-Powered Enquiry Committee should address certain issues on a priority basis, foremost amongst which is the matter relating to the alleged incidents of targeted violence, harassment and molestation of female protesters.

The Cockroach Janta Party (CJP)-led march to Parliament on 20th of July in Delhi over alleged examination paper leaks resulted in violent clashes, leaving several people injured among both protesters and security personnel as crowds breached barricades.